క్లుప్తంగా

తాళం వేసిన ఇంట్లో చోరీ



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీమ్

గుంతకల్లు టౌన్: తాళం వేసిన ఇంట్లోకి దుండగులు చొరబడి బంగారు, వెండి వస్తువులు ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన మేరకు... గుంతకల్లులోని రైల్వేస్టేషన్ రోడ్డులో నివాసముంటున్న విఘ్నేష్, కూల్‌డ్రింక్స్ వ్యాపారి జి.రాజా గత నెల 29న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలసి కణేకల్లు మండలం నల్లంపల్లికి వెళ్లారు. దుండగులు తాళాన్ని బద్ధలుగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువా తెరిచి 8 తులాల బంగారు నగలు, 250 గ్రాముల వెండి సామగ్రి, రూ.15 వేలు అపహరించుకెళ్లారు. సోమవారం మధ్యాహ్నం రాజా ఇంటికి చేరుకున్నప్పుడు ఘటన వెలుగుచూసింది. మంగళవారం ఉదయం క్లూస్‌టీమ్‌ను రంగంలోకి దింపి వేలిముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు.

బీకేఎస్ విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీలు

బుక్కరాయసముద్రం: రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచారని పీడీ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 21 23 వరకు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో జరిగిన 8వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో అనంతపురం బాలికల జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఇందులో బీకేఎస్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి చరిత అత్యంత ప్రతిభ కనబరిచిందన్నారు. చరితను పీడీ గోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శారద, పీడీ లలితమ్మ అభినందించారు.

రైతుబిడ్డకు డాక్టరేట్



భీమేశ్వర రెడ్డి

యాడికి: కోనుప్పలపాడు గ్రామానికి చెందిన రైతు వద్దిరెడ్డి రామనాథరెడ్డి కుమారుడు వద్దిరెడ్డి భీమేశ్వర రెడ్డికి మంగళవారం కర్ణాటక బెల్గాంలోని విశ్వేశ్వరయ్య టెక్నాలాజికల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భీమేశ్వర్ రెడ్డి బెంగళూరులోని ఆక్స్‌ఫర్డ్ ఇంజనీరింగ్ కాలేజీలో కార్పొరేట్ రిలేషన్ హెడ్‌గా పని చేస్తున్నాడు. మేనేజిమెంట్ విభాగంలో భాస్కరన్ ఆచార్యుల పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ రిస్క్ -రిటర్న్ అనాలిసిస్ ఆఫ్ సెలెక్టెడ్ ఈక్విటీ స్టాక్స్ లిస్టెడ్ ఇన్ బీఎస్ఈ అనే అంశంపై పరిశోధన చేశారు.

ప్రశాంత జీవనం గడపాలి



డబ్బ్యూ శ్రీనివాసులు దంపతులకు సెటిల్‌మెంట్ పత్రాలు అందిస్తున్న డీఆర్‌ఎం

గుంతకల్లు: ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని డీఆర్‌ఎం మనీష్ అగర్వాల్ సూచించారు. డివిజన్ వ్యాప్తంగా పదవీ, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన దాదాపు 29 మందికి ఉద్యోగులకు సెటిల్మెంట్ కార్యక్రమం మంగళవారం డీఆర్‌ఎం కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. ఈ సందర్భంగా దాదాపు 29 మందికి రూ.9 కోట్లకు పైగా మొత్తాన్ని సెటిల్మెంట్ రూపంలో రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించారు. సీనియర్ డీఎఫ్‌ఎం ప్రదీప్, సీనియర్ డీపీఓ జయశంకర్ చౌహాన్ ఉన్నారు.

మెరుగైన సేవలందించండి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్

శింగనమల: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్ సిబ్బందికి సూచించారు. మంగళవారం తరిమెల పీహెచ్‌సీలో ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆశావర్కర్లు ప్రజల వైద్య పరమైన సమస్యలను ఏఎన్‌ఎం, వైద్యుల దృష్టికి తీసుకరావాలన్నారు. వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల ద్వారా మరింతగా ప్రజలకు సేవలందించాలన్నారు. తరిమెల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్. ఫిర్దోస్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం పీహెచ్‌సీలో సమావేశ భవనాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించి, రోగులతో మాట్లాడారు.

వాటర్ ప్లాంట్ల తనిఖీ

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న పలు వాటర్ ప్లాంట్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లైసెన్స్ ఇతర రికార్డులను పరిశీలించారు. అన్ని అనుమతులు ఉంటేనే వాటర్ ప్లాంట్లు నడపాలని, లేక పోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 18 వార్డులో ఆవార్డు ఇన్‌చార్జ్ దాసరి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే, గుంతకలు మున్సిలప్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే నాలుగేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకుఅందించిన లబ్ధిని వివరించారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయాలని స్థానికులు కోరారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. స్థానిక సీఎస్ఐ చర్చి వద్ద పడమటి గేటు వైపు సీసీరోడ్డు నిర్మించాలని చర్చి సభ్యులు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా వితంతువు ఓబుళమ్మకు రూ.5 వేలు, వృద్ధుడు సుంకన్నకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

రామరాజ్యం తలపిస్తోంది

ఈసందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే రెండుకళ్లుగా పాలన సాగుతోందన్నారు. ఆల్‌ఫ్రీ బాబు చంద్రబాబు, ఆయన ప్యాకేజీ దత్త పుత్రుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్ సినీ డైలాగులను నమ్మేంతా అమాయకులు ఏపీ ప్రజలు కాదన్నారు. సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధించిన ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ జానకిరామిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి, గొరప్ప, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, సచివాలయాల పట్టణ కన్వీనర్ బీ ఆసిఫ్, సీ అబ్దుల్‌రజాక్, అన్వర్‌బాషా, రవూఫ్, బోయ రామచంద్ర, జీ రాజశేఖర్, జోజోడే కుమార్, పార్వతీశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, ఫర్యాద్, శివ, రమణ, మధుసనూధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శీనా, ఓబులేసు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

- ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ
- దండువారిపల్లి, కేకే అగ్రహారంలో ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభం

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాయల వ్యవస్థతో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మంగళవారం దండువారిపల్లిలో రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, కేకే అగ్రహారంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, అంగన్‌వాడీ కేంద్రం, వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టి వాటిలో ప్రజల కష్ట సుఖాలను స్వయంగా చూసి వాటికి అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. సీఎం వైఎస్ జగన్ 99 శాతం హామీలను నెరవేర్చడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.

సచివాలయాలు ద్వారా పేదల అభ్యున్నతి..

దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి వాటిలో సిబ్బంది, వలంటీర్లను నియమించారని ఆలూరు సాంబశివారెడ్డి, బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండానే పథకాలు పొందతున్నారరు. ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు, పంట నష్ట పరిహారం, బీమా తదితర సేవలు పొందుతున్నారన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు అవసరమైన పౌర సేవలు పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అండగా ఉన్నారన్నారు. గత టీడీపీ పాలనలో ఆ పార్టీ కార్యకర్తలను జన్మభూమి కమిటీలుగా ఏర్పాటు చేసుకుని టీడీపీ వారికే సంక్షేమ పథకాలు అందించారన్నారు. సీఎం వైఎస్ జగనన్న ప్రభుత్వంలో కులమతాల, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయ భాస్కర్, నాయకులు ఆలూరి రమణారెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, సర్పంచ్‌లు భాగ్యమ్మ, రేణుక, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఎంపీటీసీ రామచంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, సాకే లక్ష్మీనారాయణ, రామచంద్రారెడ్డి, ఆగ్రోస్ రామకృష్ణారెడ్డి, రవి, శేఖర్‌రెడ్డి, రామ్మోహన్, నారాయణ, కొండమ్మ, రంగా, శ్రీనివాసరెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం చేయండి



మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కృష్ణవేణి

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్ సర్వీసెస్(డీసీహెచ్‌ఎస్) డాక్టర్ ఎం కృష్ణవేణి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. స్థానిక ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను అందించడంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆరోగ్యశ్రీ కింద మెరుగైన సేవలందించడం ద్వారా వైద్యులు, సిబ్బందికి కేసులను బట్టి ప్రభుత్వం అదనంగా డబ్బు చెల్లించడంతో పాటు నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఆస్పత్రిలో అదనపు భవనాల నిర్మాణపు పనులు పూర్తయ్యాయని, వీటి ప్రారంభానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, వైద్యులు ఉన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

తాడిపత్రి: మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రంగారావు అధికారులను కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరస్వతి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జెడ్పీటీసీ రమణమ్మ, తహసీల్దార్ మునివేలు, ఎంఈఓలు నాగరాజు, రామగోవిందరెడ్డి, సీడీపీఓ సాజిదా బేగం, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, ఏఓ వాసుదేవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



గర్భిణులకు పండ్లు, పౌష్టికాహార ప్యాకెట్లను అందిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ తల్లిపాలతో శిశువుని పలు రకాల రోగాల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ వారు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, పండ్లు అందజేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రేణుక, వరలక్ష్మి, సభ్యులు ఇందిరా, శాంత, సుగుణ, సుధా, త్రిస్లా, రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

నార్పల: తల్లిపాలతోనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ భారతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉయ్యాలకుంటలో అంగన్‌వాడీ–2 సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్ర పాలు ఇవ్వాలన్నారు. సూపర్‌వైజర్లు సునాలిని, రాజమణి, శాంతకుమారి పాల్గొన్నారు.

పామిడి: ఎద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఏసీడీపీఓ నాగమణి తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గన్నారు.

ఎస్‌హెచ్‌జీల ఆర్థిక ప్రగతికి సహకరించండి



మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: స్వయం సహాయక సంఘాల సభ్యులు, చిరువ్యాపారుల ఆర్థిక బలోపేతానికి బ్యాంక్ అధికారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. మంగళవారం సాయంత్రం కమిషనర్ చాంబర్‌లో టౌన్ లెవెల్ బ్యాంకర్ల సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ జగనన్నతోడు, పీఎంస్వానిధి కింద సీనియారిటీ ప్రకారం సభ్యులకు విరివిగా రుణాలివ్వాని, లేని పక్షంలో వారు మైక్రోఫైనాన్స్ కంపెనీలను ఆశ్రయించి అధిక వడ్డీల ఉచ్చులో చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. రుణాలు సక్రమంగా చెల్లించని వారి నుంచి మెప్మా సిబ్బంది ద్వారా రికవరీ చేయించి బ్యాంకులకు సహకరిస్తామన్నారు. సమావేశంలో మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవాని, బ్యాంక్ లింకేజీ టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కాటమయ్య, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

లక్ష నాగావళి దళార్చన



అర్చనలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

గుంతకల్లు: అధిక శ్రావణమాసం మూడో మంగళవారం సందర్భంగా స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆంజనేయస్వామి వారికి లక్ష నాగావళి దళార్చన పూజను నిర్వహించారు. ఈసందర్భంగా అంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి లక్ష తమలపాకులతో అర్చన గావించారు. తొలుత ఆలయంలో అమ్మవారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు అనంతరం నాగావళి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ఆర్యవైశ్య దంపతులు పాల్గొన్నారు.

నేడు ఆలూరు విరాట్ బర్త్ డే

బుక్కరాయసముద్రం: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి కుమారుడు ఆలూరి విరాట్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరగనున్నాయి. బీకేఎస్ ఆర్డీటీ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీతోపాటు అన్నదానం ఏర్పాటు చేశారు. పాఠశాలకు ఎమ్మెల్యే 2 నెలల వేతనాన్ని విరాళంగా అందించనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయవర్గాలు కోరాయి.

వంతెనను ఢీ కొన్న ఐచర్ వాహనం

పామిడి: పొగరూరు వద్ద మంగళవారం అనంతపురం వెళ్తున్న ఐచర్ వాహనం వంతెన రెయిలింగ్‌ను ఢీ కొంది. ఘటనలో డ్రైవర్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కట్నం కోసం వేధింపులు

తాడిపత్రి అర్బన్: ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తాడిపత్రిలోని పోరాట కాలనీకి చెందిన శిరీష, మహమ్మద్‌వలి మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొన్ని నెలలుగా అదనపు కట్నం కావాలంటూ శిరీషను భర్త వేధిస్తున్నాడు. విషయాన్ని శిరీష తన కుటుంబీకులకు తెలపడంతో వారు కాస్త సమయం కావాలని అడిగారు. అయినా మహమ్మద్ వలిలో మార్పు రాలేదు. అతని వేధింపులు తారాస్థాయికి చేరుకోవడంతో మంగళవారం పోలీసులకు శిరీష ఫిర్యాదు చేసింది.

ఘనంగా పీర్లస్వాముల ఊరేగింపు



అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న పీర్లస్వాములు

పెద్దపప్పూరు: మొహర్రం వేడుకల్లో బాగంగా మంగళవారం పెద్దపప్పూరు, పి.కొట్టాలపల్లిలో పీర్లస్వాములను గ్రామపురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. సాయంత్రం స్వాములను అగ్నిగుండ ప్రవేశంచేశారు. అనంతరం జలధికి తరలించారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ ఖాజాహుస్సేన్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

శింగనమల: మండలంలోని తరిమెల, నిదనవాడ, ఆనందరావుపేట గ్రామంలో మొహర్రం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం ఆయా గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. సాయంత్రం పీర్లను జలధికి తరలించారు.

గుంతకల్లు రూరల్: మొలకలపెంట గ్రామంలో మొహర్రం వేడుకలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలో భారీ జనసందోహం మధ్య పీర్లను ఊరేగించారు. సాయంత్రం పీర్లను జలధికి తరలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మహిళ సమస్యను వింటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. రూరల్ పరిధిలోని ఆర్డీటీ కాలనీ, జగనన్న కాలనీల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు డ్రైనేజీలు, కుళాయిలు, అంగన్‌వాడీ కేంద్రం, వీధి దీపాలు ఏర్పాటు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వీటిని అధికారులతో పాటు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద శాతం సంక్షేమ లబ్ధి చేకూరిందన్నారు. తాడిపత్రి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. పంచాయతీ సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు మోహన్‌నాయుడు, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, జీవీపీ కాలనీ నాయకులు ప్రదీప్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాకే భారతి అందరికీ ఆదర్శం



సాకే భారతి దంపతులను సన్మానిస్తున్న రమేష్

శింగనమల: పేదరికంలో ఉన్నా పీహెచ్‌డీ పూర్తి చేసిన సాకే భారతి అందరికీ ఆదర్శమని సంపంగి గ్రూప్స్ చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం నాగులగుడ్డంలో భారతికి ఆయన రూ.లక్ష సాయం అందజేయడంతో దంపతులను ఘనంగా సన్మానించారు. భారతికి సంపంగి గ్రూప్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట సంపంగి సీఈఓ సురేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నరేంద్ర, శ్రీనివాస్, కిరణ్, భాను గౌడ,శేషు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

గుత్తి రూరల్: రజాపురం గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై నాటుసారా తరలిస్తున్న కదిరిపల్లికి చెందిన రవి అనే వ్యక్తిని మంగళవారం సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 80 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్ఐ అలీ అహ్మద్ తెలిపారు.

గుండెపోటుతో రైల్వే ఉద్యోగి మృతి

గుత్తి: గుత్తి ఆర్ఎస్ కు చెందిన రైల్వే ఉద్యోగి అక్బర్ (46) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు.. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన రైల్వే ఉద్యోగి అక్బర్ గుంతకల్లులో విధులు ముగించుకుని రైల్లో గుత్తికి బయలు దేరాడు. అయితే రైల్లోనే ఉన్న ఫళంగా కుప్పకూలి కింద పడిపోయాడు. ప్రయాణికులు గుత్తి ఆర్ఎస్ రైల్వే ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఇల్లు దగ్ధం

పుట్లూరు: కడవకల్లు గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బెస్త నరసింహులు ఇల్లు దగ్ధమైంది. ఘటనలో రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

ఇసుక ట్రాక్టర్, టిప్పర్ స్వాధీనం

తాడిపత్రి అర్బన్: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను చుక్కలూరు క్రాస్ వద్ద , ట్రాక్టర్‌ను సీబీ రోడ్డులోని ఓగేటి పెట్రోల్ బంకు వద్ద సెబ్, ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుకున్నారు.

సంక్షిప్త సమాచారం

డ్రైవర్లను అరెస్టు చేసి పోలీసులకు అప్పగించినట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

రైతాంగానికి తోడ్పాటు అందిస్తాం

బుక్కరాయసముద్రం: రైతాంగానికి అన్నివిధాలా తోడ్పాటు అందిస్తామని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం రెడ్డిపల్లి కేవీకేలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ 2023–24లో నార్పల మండలం సిద్ధరాచెర్ల, గొల్లపల్లి గ్రామాలను రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం దత్తత తీసుకుందన్నారు. అనంతరం రైతులకు ఆస్ట్రేలియన్ రెడ్ నేపియర్ గడ్డి పుల్లలు, క్రీప్ దాణా అందజేశారు. పశు శాస్త్రవేత్త డాక్టర్ మాధవి ఉన్నారు.

డీఏఓ ఆకస్మిక తనిఖీ

పామిడి: గజరాంపల్లి, ఎద్దులపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రాలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ఆయా కేంద్రాల్లో రైతు సేవలపై సిబ్బందితో సమీక్షించారు. పీఎం కిసాన్ ఈకేవైసీ, సీసీఆర్‌సీ కార్డులు, పొలంబడి, ఫర్టిలైజర్ సేల్స్, కస్టమ్ ఐయరింగ్ సెంటర్, ఎంటర్ సేవ యాప్‌లో నమోదు, రైతు భరోసా రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఏఓ డీ లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

దాడిలో వ్యక్తి మృతి

గుత్తి రూరల్ : అప్పు విషయంగా చెలరేగిన ఘర్షణలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... తురకపల్లికి చెందిన చిల్లర దుకాణం నిర్వహిస్తున్న రవి వద్దకు మంగళవారం అదే గ్రామానికి చెందిన ధర్మరాజు అలియాస్ చిరంజీవి(35) వెళ్లి బీడీల కట్ట అడిగాడు. డబ్బులిస్తే బీడీలు ఇస్తానని, గతంలో ఇచ్చిన వాటికి ఇప్పటి వరకూ డబ్బు ఇవ్వలేదని రవి తెలిపాడు. ఈక్రమంలో చిరంజీవిని రవి పక్కకు తోయడంతో నేరుగా వెళ్లి మెట్లపై పడ్డాడు. తలకు తీవ్ర గాయమైన చిరంజీవిని కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి అనంతపురంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కమనీయం.. శివపార్వతుల కల్యాణం

పెద్దపప్పూరు: అశ్వత్థ నారాయణస్వామి క్షేత్రంలో మంగళవారం శివపార్వతుల కల్యాణమహోత్సవం కమనీయంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు సుదీర్‌కుమార్ శర్మ, బాలసుబ్రమణ్యమణ్యశర్మ స్వాములను పట్టువస్త్రాలతో వధూవరులుగా ముస్తాబు చేసి కల్యాణం జరిపించారు. భక్తులకు ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రహంణ్యాంలు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని 13వ వార్డులో బుధవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు పెద్దపప్పూరులో కార్యక్రమం జరగనుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఓటు వజ్రాయుధం

తాడిపత్రి అర్బన్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ మునివేలు పేర్కొన్నారు. మంగళవారం తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి.సుబ్బారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

గుత్తి: పట్టణంలోని అంబేడ్కర్ ఆటోస్టాండ్ వద్ద మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఆటోడ్రైవర్ల అసోసియేషన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రామదాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటో డ్రైవర్లను గౌరవించాలన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు అంజి, సెక్రటరీ నజీర్, జాయింట్ సెక్రటరీ రజాక్, గౌరవాధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు రజాక్, కార్యదర్శి నాగార్జున, మురళి ఆచారి, బాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళకు పాముకాటు

గుత్తి రూరల్: కొజ్జేపల్లిలో ఓ మహిళకు మంగళవారం పాముకాటు వేసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఉన్నాయి. గ్రామానికి చెందిన గోపాలక్క గ్రామ శివారులోని వేరుశనగ పొలంలో కూలీ పనులకు వెళ్లింది. పొలంలో పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. బిగ్గరగా కేకలు వేయగా తోటి కూలీలు వచ్చి పామును చంపివేశారు. గోపాలక్కను అనంతపురం సర్వజనా సుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.